# ఇండియన్ ఎకానమీ

**1.** బ్రిటిష్‌వారు భారత్‌లో సంపద దోపిడీకి అనుసరించిన విధానాలు ఏవి?

ఎ. వర్తక విధానాలు బి. వ్యయాలు, చెల్లింపులు సి. మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతి డి. అటవీ ఉత్పత్తుల పెంపు

1) ఎ, బి, డి 2) బి, సి, డి 3) సి, డి 4) ఎ, బి, సి

**2.** కింది వాటిలో సరికానిది?

1) సంపద దోపిడీ అధ్యయనం - నౌరోజీ

2) బ్రిటిష్ పాలనకు ముందు ప్రధాన వర్తక కేంద్రాలు - సూరత్, మీర్జాపూర్

3) 1868 లో నౌరోజీ ప్రకారం తలసరి ఆదాయం రూ. 20

4) రైత్వారీ పద్ధతి - బెంటింక్

**3.** కాకతీయుల కాలంలో స్వదేశీ, విదేశీ వ్యాపారం నిర్వహించిన వర్గాలు?

1) వైశ్యులు 2) బలిజలు 3) సేట్లు 4) పై అందరూ

**4.** బ్రిటిష్‌వారు భారతదేశంలో భూసేకరణ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1894 2) 1857 3) 1941 4) 1926

**5.** అల్లావుద్దీన్ ఖిల్జీ వద్ద 'అమిల్' అనే ఉద్యోగ వర్గ విధి ఏమిటి?

1) రైతుల నుంచి ప్రత్యక్షంగా పన్ను వసూలు చేయడం.

2) వర్తకుల నుంచి పరోక్షంగా పన్ను వసూలు చేయడం.

3) రైతుల నుంచి పరోక్షంగా పన్ను వసూలు చేయడం.

4) కుమ్మరుల నుంచి ప్రత్యక్షంగా పన్ను వసూలు చేయడం.

**6.** 'అస్తవన' అనేది దేనికి సంబంధించిన అంశం?

1) విజయ నగర రాజ్య రెవెన్యూ శాఖ 2) మొగలుల రెవెన్యూ శాఖ

3) కాకతీయ వ్యవసాయ శాఖ 4) చోళ నీటిపారుదల శాఖ

**7.** మొగలుల కాలంలో బయట గ్రామానికి చెందిన కౌలు రైతులు ఎవరు?

1) ఖుద్‌కాస్తులు 2) పాహీలు 3) ముజారియన్‌లు 4) బిడారులు

**8.** చోళులు సంతలపై విధించిన పన్ను?

1) ఉప్పాయం 2) శెట్టిరాయ్ 3) పాడి కావల్ కూలి 4) అంగడి పట్టం

**9.** భూసేకరణలో ప్రభుత్వానికి ఏకస్వామ్య అధికారం ఉందని తెలిపిన చట్టం ఏది?

1) భూసేకరణ చట్టం - 1861 2) భూసేకరణ చట్టం - 1894

3) భూసేకరణ చట్టం - 1866 4) భూసేకరణ చట్టం - 1864

**10.** బ్రిటిష్ కాలంలో చేనేత రంగం తీవ్రంగా నష్టపోవడానికి కారణం ఏమిటి?

1) రవాణా రంగాల వృద్ధి 2) పన్నుల తగ్గింపు

3) ఎగుమతుల పన్ను తగ్గింపు 4) పైవన్నీ

**11.** మూడో పంచవర్ష ప్రణాళిక తీవ్ర వైఫల్యానికి కారణాలు ఏవి?

ఎ) చైనాతో యుద్ధం బి) పాకిస్తాన్‌తో యుద్ధం సి) కరవు కాటకాలు

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) ఎ, సి

**12.** కింది వాటిలో 6 వ ప్రణాళిక కాలంలో అమలు చేసిన పథకాలను వాటి ప్రారంభం ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి?

ఎ) జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకం బి) పునర్నిర్మాణ ఇరవై సూత్రాల పథకం

సి) జాతీయ విత్తన పథకం

1) ఎ, సి, బి 2) బి, ఎ, సి 3) ఎ, బి, సి 4) సి, బి, ఎ

**13.** కింది వాటిలో 8 వ ప్రణాళికకు సంబంధించిన అంశాలు ఏవి?

ఎ) మార్కెట్ ఆధారిత వృద్ధికి ప్రాధాన్యం బి) ప్రభుత్వ పాత్ర పరిమితం చేయడం

సి) వికేంద్రీకృత ప్రణాళికలు డి) ఆర్థిక సరళీకృత విధానాల అమలు

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

**14.** వికేంద్రీకృత ప్రణాళిక అమలులో నీతి ఆయోగ్ కింది ఏ వ్యూహం అమలు చేస్తుంది?

ఎ) 'టీమ్ ఇండియా' విధానం

బి) సహకార ఫెడరలిజం భావన

సి) గ్రామస్థాయి ప్రణాళిక వ్యూహం

డి) వ్యూహాత్మక, జాతీయ, ఆర్థిక మేథో విధానం

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి 4) ఎ, బి, డి

**15.** కింది ఏ లక్ష్యాలు 12 వ పంచవర్ష ప్రణాళిక కలిగి ఉంది?

ఎ) 2017 నాటికి గ్రామీణ టెలి సాంద్రతను 70 శాతానికి పెంచడం.

బి) 2017 నాటికి 90 శాతం మందికి బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకురావడం.

సి) వేగవంతమైన, సుస్థిర, మరింత సమ్మిళిత వృద్ధి సాధించడం.

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి 4) ఎ, సి

**16.** విశాల పరిధికి లాభాలు, సమానావకాశాల కల్పన అందించే అభివృద్ధి భావన ఏది?

1) సుస్థిర అభివృద్ధి 2) సమ్మిళిత వృద్ధి

3) ఆర్థికాభివృద్ధి 4) సుస్థిర క్రమ అభివృద్ధి

**17.** కేంద్ర ప్రభుత్వ పథకాల పునర్ వ్యవస్థీకరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) A.K. అఖిలాండేశ్వర్ 2) B.K. చతుర్వేది 3) రంగరాజన్ 4) Y.V. రెడ్డి

**18.** దేశంలో ప్రణాళికలు సామాజిక, సేవా రంగంలో కింది ఏ లక్ష్యాలు సాధించాయి?

ఎ) ఆరోగ్య, విద్యా రంగాల్లో అభివృద్ధి

బి) మరణాల రేటులో తగ్గుదల

సి) జీవన ప్రమాణ స్థాయి, తలసరి ఆదాయంలో వృద్ధి

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి 4) ఎ, సి

**19.** భారత పారిశ్రామిక రంగంలో అల్ప వినియోగ సమర్థతకు కారణాలు ఏవి?

ఎ) విద్యుత్తు, బొగ్గు, రవాణా సదుపాయాల కొరత

బి) కాటన్, మోటార్ వాహన రంగాలకు అల్ప డిమాండ్

సి) తప్పుడు నమూనాలు

డి) సాంకేతిక తప్పిదాలు

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) ఎ, సి, డి

**20.** 1991 పారిశ్రామిక చట్టం లక్ష్యాలు ఏవి?

ఎ) MRTP చట్ట నిబంధనల నుంచి మినహాయింపు

బి) ప్రభుత్వ పరిధి తగ్గింపు, నియంత్రణల తగ్గుదల

సి) విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం

1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి 4) ఎ, సి

**21.** కింది వాటిలో వాస్తవం ఏది?

ఎ) మేక్ ఇన్ ఇండియా - సెప్టెంబరు 25, 2014

బి) స్టార్టప్ ఇండియా - ఆగస్టు 15, 2015 న ప్రకటించి, 2016 జనవరి 16 న ప్రారంభించారు.

1) ఎ 2) ఎ, బి 3) బి 4) ఏదీకాదు

**22.** నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

1) నవంబరు, 2010 2) డిసెంబరు, 2011 3) జనవరి, 2011 4) ఫిబ్రవరి, 2015

**23.** భారతదేశం జాతీయ రైతు విధానాన్ని ఎప్పుడు ఆమోదించింది?

1) 2004 2) 2005 3) 2006 4) 2007

**24.** 'నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఆన్ ఇంటిగ్రేటెడ్ ఫామింగ్' అనే సంస్థకు ఇటీవల ఎక్కడ పునాది వేశారు?

1) మోతిహరి, బిహార్ 2) లఖ్‌నవూ, ఉత్తర్‌ప్రదేశ్

3) పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ 4) ఏదీకాదు

**25.** 2017-18 బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయింపుల విలువ (రూ. కోట్లలో)?

1) 18,351 2) 58,663 3) 68,331 4) 91,861

**26.** 2015 - 2016 పారిశ్రామిక రంగ వృద్ధి రేటు?

1) 7.4 2) 5.2 3) 8.6 4) 11.2

**27.** సూక్ష్మ, చిన్న పరిశ్రమల ప్రాధాన్యతలు ఏవి?

ఎ) పారిశ్రామిక వికేంద్రీకరణ బి) ఆదాయ అసమాన పంపిణీ

సి) అల్ప మూలధనం డి) మంచి పారిశ్రామిక బంధాలు

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి 3) సి, డి 4) బి, సి, డి

**28.** 'ప్రైవేటీకరణ'లో ఉండే అంశాలు?

1) PSU లను పాక్షికంగా అమ్మడం. 2) ప్రభుత్వ సంస్థల యాజమాన్యాన్ని బదిలీ చేయడం.

3) ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడులను వాపసు తీసుకోవడం. 4) పైవన్నీ

**29.** కింది వాటిలో సరైన అంశం?

ఎ. ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం - 1948

బి. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం - 1952

1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**30.** సరళీకరణ విధానాలు భారత వ్యవసాయ రంగంలో ఏ మార్పులు తెచ్చాయి?

ఎ) వ్యవసాయ సబ్సిడీల పెంపు బి) వ్యవసాయ పరపతి సంస్థాపరం కావడం

సి) తోటలు, పూల మొక్కల పెంపకం విస్తరించడం

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) బి

**31.** అంతర్జాతీయ లాభాల కోసం ప్రపంచ మార్కెట్లతో మిళితమయ్యే విధానం ఏది?

1) సరళీకరణ 2) ప్రైవేటీకరణ 3) ప్రపంచీకరణ 4) ఏదీకాదు

**32.** ఆర్థిక సంస్కరణల అనుకూల ప్రభావాలు ఏవి?

ఎ) ప్రపంచ పోటీలో పాల్గొనే శక్తి పెరగడం బి) పేదరికంలో తగ్గుదల

సి) జాతీయ ఆదాయంలో వృద్ధి డి) ప్రభుత్వ సంస్థల సమర్థత పెంపు

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి 4) ఎ, సి, డి

**33.** 'నైరోబి ప్యాకేజీ' దేనికి సంబంధించిన వ్యవసాయం, ఆహార భద్రత సంబంధ అంశాల గురించి వివరిస్తుంది?

1) IMF 2)IBRD 3) WTO 4) UNICEF

**34.** కింది వాటిలో ప్రధాన మంత్రి ముద్రా యోజన (ఏప్రిల్ 2015) పథకానికి సంబంధించినవి?

ఎ) పునర్ సహాయం ద్వారా సూక్ష్మ సంస్థలకు రూ. 10 లక్షలు అందజేయడం.

బి) 'శిశు' విభాగంలో గరిష్ఠంగా రూ. 50 వేలు ఇస్తారు.

సి) 'కిషోర్' విభాగంలో రూ. 5 లక్షలు అందజేస్తారు.

డి) 'తరుణ్' విభాగంలో రూ. 10 లక్షలు అందజేస్తారు.

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) బి, సి

**35.** గ్రామీణ రుణ గ్రస్తత ఫలితాలు ఏవి?

1) అల్ప జీవన స్థాయి 2) భూమి కోల్పోవడం 3) అల్ప సాంఘిక స్థాయి 4) పైవన్నీ

**36.** కింది వాటిలో ఏది వాస్తవం?

ఎ. నేషనల్ న్యూట్రిషన్ మిషన్ అధ్యక్షుడు ప్రధాని.

బి. నేషనల్ న్యూట్రిషన్ పాలసీ - 2001

1) ఎ, బి 2) ఎ

3) బి 4) ఎ అవాస్తవం, బి వాస్తవం

**37.** నాబార్డ్ ఆధీనంలో కింది ఏ నిధులను 2017–18 బడ్జెట్ ప్రతిపాదించింది?

ఎ) దీర్ఘకాల సాగునీటి నిధి బి) డెయిరీ ప్రాసెసింగ్ అవస్థాపన నిధి

సి) సూక్ష్మ సాగు నిధి డి) మహిళా రైతు నిధి

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) సి, డి

**38.** 'ఉన్నత భారత్ అభియాన్' దేనికి చెందింది?

1) IIT, IIM లు గ్రామాలను దత్తత తీసుకోవడం 2) కేంద్రం రాష్ట్రాలను దత్తత తీసుకోవడం

3) రాష్ట్రం జిల్లాలను దత్తత తీసుకోవడం 4) జిల్లాలు గ్రామాలను దత్తత తీసుకోవడం

**39.** 2016 ఏప్రిల్- సెప్టెంబరు మధ్య సహకార బ్యాంకుల నుంచి తీసుకున్న ఎన్ని కోట్ల రూపాయల స్వల్పకాల పంట రుణాల వడ్డీని కేంద్రం రద్దు చేసింది?

1) 660 2) 1200 3) 1100 4) 880

**40.** ఆర్థిక సంస్కరణలో ప్రధాన అంశాలు?

1) సరళీకరణ 2) ప్రైవేటీకరణ 3) ప్రపంచీకరణ 4) పైవన్నీ

**41.** కింది ఏ విధానంలో భూమిశిస్తు వసూలు బాధ్యతను గ్రామపెద్ద కలిగి ఉంటారు?

1) రైత్వారీ 2) జమిందారీ 3) మహల్వారి 4) సహకార

www.eenadupratibha.net

**42.** భారత దేశ జనాభా విధానంలో ప్రధాన అంశాలు?

ఎ) జననాల రేటులో వృద్ధి  బి) ప్రోత్సాహకాలు  సి) పరిశోధన, సంస్థాగత వ్యూహాలు

1) బి, సి  2) ఎ, బి  3) ఎ, సి  4) ఎ

**43.** దేశంలో వృత్తుల వారీ వ్యవస్థలో (1951) వాస్తవాలు ఏవి?

1) ప్రాథమిక రంగం - 72.1%  2) ద్వితీయ రంగం - 12.6%

3) తృతీయ రంగం - 15.6%  4) పైవన్నీ

**44.** జాతీయ నీటి వనరుల విధానాన్ని ప్రకటించింది?

1) 2002  2) 2014  3) 2015  4) 2016

**45.** 'బ్యాక్‌వర్డ్ రీజియన్స్ గ్రాంట్ ఫండ్'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

1) 2005 - 06  2) 2006 - 07  3) 2008 - 09  4) 2010 - 11

**46.** దేశంలో ప్రాంతీయ ప్రణాళికల వైఫల్యానికి కారణాలు?

ఎ) ధనిక రాష్ట్రాలు నిధులు ఇవ్వకపోవడం

బి) నాసిరకం, అల్ప అవస్థాపన సౌకర్యాలు

సి) నిధుల కేటాయింపులో రాజకీయాలు

డి) ప్రణాళిక కేటాయింపులను వినియోగించకపోవడం

1) ఎ, బి, సి  2) ఎ, బి, సి, డి  3) బి, సి  4) సి, డి

**47.** ప్రాంతీయ అసమానతలను తెలిపే సూచిక ఏది?

1) రాష్ట్ర ఆదాయం  2) పట్టణీకరణ

3) విద్యుత్ తలసరి వినియోగం  4) పైవన్నీ

**48.** కంపెనీ చట్టం - 1956 స్థానంలో తీసుకొచ్చిన చట్టం?

1) MRTP  2) CCI  3) CSR  4) ఏదీకాదు

**49.** వీటిలో 'నీతి ఆయోగ్' విధానపరమైన సూత్రాలు?

ఎ) సుస్థిరత  బి) జనాభా డివిడెండ్  సి) సమ్మిళితం  డి) ప్రజా భాగస్వామ్యం

1) ఎ, బి  2) బి, సి, డి  3) ఎ, బి, సి, డి  4) సి, డి

**50.** కింది వాటిలో వాస్తవాలు ఏవి?

ఎ) బ్రిటిష్ పాలన మధ్య తరగతి వర్గాన్ని సృష్టించింది.

బి) బ్రిటిషర్లు తోటల పెంపకానికి భారీ పెట్టుబడులు పెట్టారు.

సి) 1884 లో బ్రిటిషర్లు వ్యవసాయదారుల రుణ చట్టం చేశారు.

1) ఎ, బి  2) బి, సి  3) ఎ, బి, సి  4) ఎ, సి

## జవాబులు

**1-4; 2-4; 3-4; 4-1; 5-1; 6-1; 7-2; 8-4; 9-2; 10-1; 11-3; 12-3; 13-4; 14-2; 15-2; 16-2; 17-2 18-2; 19-3; 20-2; 21-2; 22-1; 23-4; 24-1; 25-2; 26-1; 27-2; 28-4; 29-3; 30-3; 31-3; 32-2; 33-3; 34-3; 35-4; 36-2; 37-1; 38-1; 39-1; 40-4; 41-3; 42-1; 43-4; 44-1; 45-2; 46-2; 47-4; 48-3; 49-3; 50-3.**

**రచయిత: దాసరి రాజేందర్**